ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 20.04.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. గత దశాబ్దంలో 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్'తో సమ్మిళిత అభివృద్ధికి ఎన్‌డిఎ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీజేపీ సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు.
2. వికసిత్ భారత్ @ 2047 స్వప్న సాకారానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీజేపీ సీనియర్ నాయకురాలు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.
3. కొత్త నేర చట్టాల అమలుతో దేశం పరివర్తనతో ముందుకు కొన సాగుతున్నట్లు స్పష్టమైన సూచనలు కనిపిస్తున్నాయని భారత ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డివై చంద్రచూడ్ అన్నారు.
4. మాల్దీవుల ద్వీపసమూహంలో రేపు జరగనున్న నాలుగో బహుళపార్టీ పార్లమెంటరీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది.
5. ఐపీఎల్ క్రికెట్‌లో ఈరోజు రాత్రి ఢిల్లీలో జరిగే మ్యాచ్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తలపడనుంది.

---------------------------------

**PM RALLY -PARBHANI**

గత దశాబ్దంలో 'సబ్కా సాథ్, సబ్కా వికాస్'తో సమ్మిళిత అభివృద్ధికి ఎన్‌డిఎ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీజేపీ సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. మహారాష్ట్రలోని నాందేడ్‌లో ర్యాలీ అనంతరం పర్భానీలో జరిగిన బహిరంగ ర్యాలీలో మోదీ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం పేదరికాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తోందని,

పైరసరఫరాలు సరసమైన పంపిణీకి హామీ ఇస్తోందని మోదీ ప్రజలకు భరోసా ఇచ్చారు. తమ ప్రభుత్వం మూడోసారి ఎన్నికల్లో విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను కొనసాగించి పూర్తి చేస్తానని మోదీ హామీ ఇచ్చారు. పర్భనీలో, 17 జనౌషధి కేంద్రాల ద్వారా రాయితీ ధరలకు మందులను అందించడం, ఉజ్వల యోజన ద్వారా మహిళలకు లబ్ధి చేకూర్చడం, తొమ్మిది లక్షలకు పైగా జంతువులకు టీకాలు వేయడం వంటి కార్యక్రమాలు సంక్షేమంపై తమ ప్రభుత్వ దార్శనికతకు నిదర్శనంగా మోదీ పేర్కొన్నారు. సోయాబీన్, మినుము, జొన్న వంటి పంటలపై దృష్టి సారించిన వ్యవసాయంపై ఆధారపడిన మరాఠ్వాడా ఆర్థిక వ్యవస్థను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని మోదీ విమర్శించారు.

**NSD**

---------------------------

**SITHARAMAN-GCCI**

వికసిత్ భారత్ @2047 స్వప్న సాకారానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీజేపీ సీనియర్ నాయకురాలు,  ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పునరుద్ఘాటించారు. అహ్మదాబాద్‌లో గుజరాత్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ జిసిసిఐ నిర్వహించిన వికసిత్ భారత్ @2047పై జరిగిన ముఖాముఖిలో  ఆమె మాట్లాడుతూ, రెండంకెల ద్రవ్యోల్బణం స్థాయి నుంచి  నేటి భారతదేశ ఆర్థిక పరివర్తనను, అధిగమించిన గత సవాళ్లను ఆమె ముఖ్యంగా ప్రస్తావించారు. పెట్టుబడులను ఆకర్షించడంలో గుజరాత్ రాష్ట్ర కీలక పాత్ర, వస్త్ర పరిశ్రమ, రసాయనాలు, సెమీకండక్టర్స్, అంతరిక్ష రంగంలో సాధించిన విజయాల గురించి కూడా ఆమె మాట్లాడారు.

**NSD**

----------------------------

**CJI-CONFERENCE**

కొత్త నేర చట్టాల అమలుతో దేశం పరివర్తనతో ముందుకు కొన సాగుతున్నట్లు స్పష్టమైన సూచనలు కనిపిస్తున్నాయని భారత ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డివై చంద్రచూడ్ అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన ఒక సదస్సులో డాక్టర్ చంద్రచూడ్ ప్రసంగిస్తూ, భారతీయ న్యాయ

సంహిత, భారతీయ నాగ్రిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్యా అధినియమ్ అనే మూడు నేర చట్టాలు అమలులోకి రావడంతో దేశంలోని నేర న్యాయ వ్యవస్థలో గణనీయమైన పునర్నిర్మాణం జరుగుతోందని అన్నారు. కృత్రిమ మేధస్సు వినియోగాన్ని గురించి డాక్టర్ చంద్రచూడ్ చెపుతూ.. నేరాల విచారణ పురోగతిని తెలుసుకోవడానికి న్యాయవ్యవస్థను కృత్రిమ మేధ బలోపేతం చేస్తుందన్నారు. పలు ప్రక్రియలలో జరిగే ఉల్లంఘనలను గుర్తించే ఉద్దేశ్యంతో కృత్రిమ మేధ వినియోగించాలని భారత ప్రధాన న్యాయమూర్తి కోరారు. దేశంలోని ప్రతి పౌరుడు ఈ కొత్త చట్టాలను పాటిస్తే అవి విజయవంతమవుతాయని చంద్రచూడ్ పేర్కొన్నారు. ఈ 21వ శతాబ్దంలో కొత్త క్రిమినల్ చట్టాలను రూపొందించడం ఒక చారిత్రాత్మక చర్య అని కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ అన్నారు. ఈ చట్టాలలో ఆన్‌లైన్ విచారణలు, ఇ-ఫిల్లింగ్ వంటి ఫీచర్లు ఉన్నాయని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.

**NSD**

-------------------------------

**KERALA-PRIYANKA CAMPAIGN**

దేశంలో రాజకీయ ప్రయోజనాల కోసం నేడు సంస్కృతి, మతం, భాషల్లో ఏకరూపత బలవంతంగా రుద్దుతున్నారని, దేశంలో భిన్నత్వం ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. చాలకుడి నియోజక వర్గంలో UDF అభ్యర్థికి మద్దతుగా జరిగిన బహిరంగ సభలో ఆమె ప్రసంగిస్తూ, కొంతమంది వారి గుత్తేదారులకు అనుకూలంగా విధానాలు రూపొందించి, మరోపక్క అనేక మందిని నిరుద్యోగం పేదరికంలోకి నెట్టడం గమనిస్తున్నామన్నారు. ఎన్డీఏ హయాంలో దేశ వృద్ధి రేటు 7.5 శాతం నుంచి 5.9 శాతానికి పడిపోయిందని, జాతీయ రుణభారం 55 లక్షల కోట్ల నుంచి 205 లక్షల కోట్ల రూపాయలకు పెరిగిందని ప్రియాంక ఆరోపించారు. భారత్ ప్రస్తుతం తన మనుగడ సాగించడానికి ఐక్యత అవసరమని, భిన్న సంస్కృతి కలిగి ఉండాలనే ప్రేమ, దేశ పౌరుల కలలను నెరవేర్చడానికి నిజమైన అభివృద్ధి విస్తరించాలని ఆమె అన్నారు.

**NSD**

-------------------------

**EPFO- DATA**

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ, EPFO లో ఫిబ్రవరి 2024 నెలలో నికరంగా 15.48 లక్షల మంది సభ్యులు చేరారని ఆ సంస్థ పేర్కొంది. ఈరోజు విడుదల చేసిన EPFO తాత్కాలిక పేరోల్ డేటా ఈ నెలలో దాదాపు 7.78 లక్షల మంది కొత్త సభ్యులు నమోదు చేసుకున్నట్లు పేర్కొంది. ఫిబ్రవరిలో అదనంగా చేరిన సభ్యుల్లో కొత్త సభ్యులలో 56.36 శాతం మంది 18 నుండి 25 సంవత్సరాల వయస్సు గల వారి ఆధిపత్యం ఈ నివేదికలో గుర్తించదగిన అంశంగా పేర్కొంది. వ్యవస్థీకృత సంఘటిత రంగంలో చేరే వ్యక్తులలో ఎక్కువ మంది యువత, ప్రధానంగా మొదటి సారి ఉద్యోగాన్ని కోరుకునేవారు ఈ కోవకు చెందిన వారిగా పేర్కొంది. దాదాపు 11.78 లక్షల మంది సభ్యులు తొలుత నిష్క్రమించి, ఆ తర్వాత మళ్లీ EPFOలో చేరారని పేరోల్ డేటా లో పేర్కొన్నారు. మహిళా సభ్యుల చేరిక అనేది మరింత సమిళ్లిత, విభిన్నమైన శ్రామికశక్తి లోని విస్తృత మార్పును సూచిస్తోందని పేర్కొంది.

**NSD**

---------------------------

**ANDHRA PRADESH-NOMINATION**

ఆంధ్రప్రదేశ్‌లోని 175 శాసనసభ, 25 లోక్సభ స్థానాలకు నామినేషన్ దాఖలు ప్రక్రియ కొనసాగుతోంది. పలువురు ప్రముఖ నేతలు నామ పత్రాలు దాఖలు చేశారు. కుప్పం అసెంబ్లీ నియోజకవర్గానికి తన భర్త, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు తరపున నారా భువనేశ్వరి, రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు డి.పురంధరేశ్వరి నిన్న నామినేషన్ దాఖలు చేయగా, తెలుగుదేశం పార్టీ నాయకుడు, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. కడప పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల నామినేషన్ దాఖలు చేశారు. కాగా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి,

జనసేన అధినేత కె.పవన్‌కల్యాణ్ రానున్న రోజుల్లో కడప, పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి తమ నామ పత్రాలను దాఖలు చేయనున్నారు.

**NSD**

------------------------------

**MALDIVES ELECTION**

మాల్దీవుల ద్వీపసమూహంలో రేపు జరగనున్న తన నాలుగో బహుళపార్టీ పార్లమెంటరీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. పీపుల్స్ మజ్లిస్‌పై పట్టు కోసం ఎనిమిది రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి, మొత్తం 93 నియోజకవర్గాల్లో మొత్తం 368 మంది అభ్యర్థులను బరిలోకి నిలుపుతున్నాయి. పార్లమెంటులో ప్రభుత్వ అనుకూల మెజారిటీని సాధించాల్సిన ఆవశ్యకతను ఆ దేశ అధ్యక్షుడు డాక్టర్ ముయిజ్జు నొక్కిచెప్పారు. మాల్దీవుల రాజ్యాంగం ప్రకారం, అన్ని ప్రభుత్వ నిర్ణయాలకు పార్లమెంటరీ మెజారిటీ అవసరం కాగా ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లులపై ఆమోదం తెలిపే పాత్రను, పాలనలో పార్లమెంటరీ వ్యవస్థ కీలక పాత్రను ఎన్నికలు తెలియజేస్తున్నాయి.

**NSD**

---------------------------

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో ఈ రాత్రి ఢిల్లీలో జరిగే మ్యాచ్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభమవుతుంది. గత రాత్రి లక్నోలో జరిగిన మ్యాచ్లో లక్నో సూపర్ జెయింట్ జట్టు చెన్నై సూపర్ కింగ్స్ జట్టును ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించింది. 177 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో 19 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసి విజయం సాధించింది. అంతకుముందు బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది.

**NSD**

---------------------------

REV:**WOMEN WRESTLER**

కిర్గిజ్‌స్థాన్‌లోని బిష్‌కెక్‌లో జరుగుతున్న ఆసియా ఒలింపిక్ గేమ్ క్వాలిఫయర్‌లో భారత మహిళా రెజ్లర్లు వినేష్ ఫోగట్, అన్షు మాలిక్, రీతికా, మాన్సీలు ఈరోజు సెమీఫైనల్‌కు చేరుకున్నారు. వినేష్ కంబోడియా కి చెందిన స్మనంగ్ డిట్‌ను సులభంగా ఓడించగా, 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్ రజత పతక విజేత అన్షు మాలిక్ సాంకేతికంగా ఆధిక్యతతో కిర్గిజ్‌స్థాన్‌కు చెందిన కల్మిరా బిలింబెకోవాను ఓడించింది. అండర్ 23 ప్రపంచ ఛాంపియన్ రీతికా చైనాకు చెందిన జువాంగ్ వాంగ్‌ను అధిగమించింది. కజకిస్థాన్‌కు చెందిన ఇరినా కుజ్నెత్సోవాపై గెలుపొందడం ద్వారా మాన్సీ కూడా చివరి-4 మ్యాచ్ల దశకి చేరుకుంది.

**NSD**

---------------------

**J&K REVIEW MEETING**

కశ్మీర్ లోయలో ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ కాశ్మీర్ వి.కె. Birdi కేంద్ర రిజర్వ్ పోలీస్ బలగాల ఐ జి పి జనరల్ ఆఫీసర్ కమాండింగ్ విక్టర్ ఫోర్స్‌తో కలిసి DPO అవంతిపోరాలో నిన్న ఉమ్మడి భద్రత సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రజల భద్రతకు భరోసా ఎన్నికల ప్రక్రియ సమగ్రతను, బలోపేతం చేసే వ్యూహాలను రూపొందించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది.

**NSD**

---------------------------

**KGS: HC** **SSP-I**

**20.04.2024**

**J&K REVIEW MEETING**

In the Kashmir Valley, IGP Kashmir V.K. Birdi along with IGP CRPF and GOC Victor Force held a joint security review meeting at DPO Awantipora yesterday.

The meeting focused on devising strategies ensuring public safety and upholding the integrity of the electoral process. IGP Kashmir urged SSPs and their counterparts in Central Armed Police Forces (CAPFs) and Rashtriya Rifles (RR) to critically evaluate and enhance existing strategies

to thwart any potential terror activities. Emphasis was placed on the necessity of revisiting and fortifying area domination tactics to cover any vulnerable areas effectively. He further directed the officers to work without any prejudice, take stern action against those violating the law, and ensure that law enforcement agencies are well prepared to respond quickly and effectively to any emergent situations.

During the meeting, the IGP Kashmir also directed the DIGs to strengthen the security grid of their respective areas and facilitate the safe passage of CAPFs across districts. He emphasized strict adherence to Standard Operating Procedures (SOPs) & stressed upon the officers to increase focus on human intelligence gathering along with technical inputs so as to intensify anti-terrorist operations to flush out the inimical elements. <><>

**SUNIL, KOUL,**

**SRINAGAR, MAIL, 1535 HRS**

**KGS: HC SSP-I**

**20.04.2024**

**SITHARAMAN-GCCI**

Senior BJP leader and Finance Minister Nirmala Sitharaman reiterated the commitment of the BJP government to achieve the dream of Viksit Bharat @2047.

Speaking at an interaction session on Viksit Bharat @2047 organised by the Gujarat Chamber of Commerce and Industries GCCI in Ahmedabad, Ms Sitharaman highlighted India's economic transformation, noting past challenges such as double-digit inflation.

She also talked about Gujarat's pivotal role in attracting investments, its success in textiles, chemicals, semiconductors and aerospace. <><>

**Aparna Khunt,**

**Ahmedabad, MAIL, 1537 HRS**

**KGS: HC SSP-I**

**20.04.2024**

**ANDHRA PRADESH-NOMINATION**

Filing of Nomination is under way for 175 Assembly and 25 Parliament seatrs in Andhra Pradesh. Many prominent leaders filed their

nominations. Nara Bhuvaneswari, submitted nomination on behalf of her husband, Telugu Desam Party Chief Nara Chandra Babu Naidu for Kuppam Assembly constituency, while State BJP Chief D.Purandhareshwari filed nomination yesterday for Rajamahendravaram parliamentary constituency. Telugu Desam Party leader and renowned actor Nandamuri Balakrishna filed his nomination from Hindupur Assembly constituency.

Y.S.Sharmila, State Congress Chief filed her nomination from Kadapa Parliamentary constituency.

YSRCP President and Chief Minister Jagan Mohan Reddy and Janasena Party Chief K.Pawan Kalyan will be filing their nominations from Kadapa and Pitaapuram assembly constituencies respectively in the coming days.<><>

**RNU,**

**VIJAYWADA, MAIL, 1506 HRS**

**KGS: HC** **SSP-II**

**20.04.2024**

**MALDIVES ELECTION**

The Archipelago nation of Maldives is abuzz with preparations for its fourth multiparty parliamentary elections to be held tomorrow. Eight political parties are vying for control of the People’s Majlis, fielding a total of 368 candidates across the 93 constituencies.

President Dr. Muizzu has been emphasizing the importance of securing a pro-government majority in parliament.

Under the Maldives Constitution, Parliamentary majority is essential for all parliamentary decisions and also has ratifying role over bills proposed by the government, underscoring its pivotal role in governance.

However, the political landscape faces potential fragmentation with the emergence of breakaway factions such as the People's National Front (PNF), led by former President Abdulla Yameen. PNF-affiliated candidates, although officially running as independents, pose a challenge to the ruling party’s dominance.

In response, the Maldivian Democratic Party (MDP), positioned as the major opposition to the current administration, has sought to unite disparate factions and minor opposition parties.

The electoral infrastructure is robust, with 602 polling stations set up across constituencies and three stationed overseas in Colombo, Sri Lanka; Trivandrum, India; and Kuala Lumpur, Malaysia. While Muizzu’s victory in

Presidential polls last year had garnered significant attention, the Parliamentary elections are very critical for the Indian Ocean country.
<><>

**Dr. Ahmed Muyeen Farooqi/Colombo/ MAIL/ 1539 HRS**

**SB FSP-I 20.04.2024**

**CJI-CONFERENCE**

Chief Justice of India Dr DY Chandrachud has said that the enactment of new criminal laws clearly indicates that the country is changing and moving forward. Addressing a conference in New Delhi today, Dr Chandrachud said that with the enactment of three criminal laws - Bharatiya Nyaya Sanhita, Bharatiya Nagrik Suraksha Sanhita and the Bharatiya Sakshya Adhiniyam, the country is set for a significant overhaul of its criminal justice system. He said, these laws have transitioned India's legal framework on criminal justice into a new age. Stressing the use of artificial intelligence, Dr Chandrachud said, AI will enable the judiciary to track progress in criminal trials. He said, AI should be deployed for the purpose of detecting aberrations in processes. He added that these new laws would be successful if every citizen of the country adopts them.

MoS Law and Justice Arjun Ram Meghwal said the enactment of new criminal laws is a historic move in this 21st century. He highlighted that these laws include features like online trials and e-filling.

**<><>PALLAVI/1320 HRS**

**SB FSP-II 20.04.2024**

REV:**WOMEN WRESTLER**

India women wrestlers, Vinesh Phogat, Anshu Malik, Reetika and Mansi have advanced to semifinals in the Asian Olympic Game Qualifier at Bishkek in Kyrgyzstan today.

**Vinesh easily defeated her Cambodian rival Smanang Dit**, while the 2021 World Championship silver medallist, Anshu Malik defeated

Kyrgyzstan's Kalmira Bilimbekova by technical superiority.

The under 23 world champion Reetika outclassed her opponent Chinese Juang Wang. And Mansi also made it to last-four by winning against Kazakhstan's Irina Kuznetsova.

**<><>PKM/NET/1403 HRS**

**SB: MEENU FSP-I**
**20.04.2024**

**PM RALLY -PARBHANI**

Senior BJP leader and Prime Minister Narendra Modi addressed a public rally in Parbhani, Maharashtra, after a rally in Nanded. He emphasised the NDA government's commitment to inclusive development with 'Sabka Saath, Sabka Vikas' over the past decade, highlighting the end of cross-border terrorism and promising further progress.

Mr. Modi reassured the public that the Government is actively tackling poverty and ensuring fair distribution of ration. He also pledged to continue and complete pending projects if re-elected for a third term. In Parbhani, initiatives like providing medicines at discounted rates through 17 Janaushadhi centres, benefiting over a quarter of a lakh women through the Ujjwala Yojana, and vaccinating more than nine lakh animals demonstrate the government's focus on welfare.

Mr. Modi criticised that Marathwada's agriculture-dependent economy, with a focus on crops like soybean, millet, and sorghum, has been neglected by past Congress governments. He highlighted the NDA government's efforts, such as the Jalyukta Shivar scheme for farmers and the completion of the Lower Dudhana irrigation project in Parbhani. He also mentioned the upcoming textile park in Amravati, which will further benefit farmers in Parbhani.

The Prime Minister urged voters to support the NDA alliance for continued development. Parbhani Lok Sabha constituency goes to vote in the second phase, on April 26. Mahadev Jankar from the NDA alliance and Sanjay alias Bandu Jadhav from the Mahavikas Aghadi are contesting in the Parbhani Parliamentary Constituency. Deputy Chief Minister and BJP Leader Devendra Fadnavis, RPI President Ramdas Athvale, Dr Bhagwat Karad, and

other alliance leaders were also present at the rally.<><>
**Samarjit Thakur/ Chhatrapati Sambhajinagar/MAIL/1330HRS.**

**SB: MEENU FSP-I**
**20.04.2024**
**KERALA-PRIYANKA CAMPAIGN**

Congress leader Priyanka Gandhi has alleged that uniformity of culture, religion and language is being imposed and diversity stamped out for political gains in the country today.

***Addressing a public meeting to support the UDF candidate in the Chalakkudy constituency, she observed that policies are made to favour certain monopolist individuals while pushing several others into unemployment and poverty. The Congress leader observed that the country's growth rate has fallen from 7.5 per cent to 5.9 per cent, while the national debt has risen from 55 lakh crore to 205 lakh crore rupees. She said India needs unity to survive, love to hold its diverse culture and real progress permeating down to fulfill the dreams of its citizens. Ms Gandhi is scheduled to address another public meeting at Pathanamthitta this afternoon and later take part in a roadshow at Thiruvananthapuram.***

<>**Raj Mohan / Kochi/MAIL/1405 HRS.**

**SB FSP-II**
**20.04.2024**

**IPL CRICKET**

In IPL Cricket, Lucknow Super Giants defeated Chennai Super Kings by eight wickets in Lucknow last night. Chasing a target of 177 runs, Lucknow overhauled the score in 19 overs, posting 180 runs for the loss of two wickets. K L Rahul contributed brilliant 82 off 53 balls for Lucknow. Earlier, put into bat, Chennai scored 176 for the loss of 6 wickets in the stipulated 20 overs. Ravindra Jadeja scored the highest 57 off 40 balls for Chennai. K L Rahul was adjudged player of the match.

Today, Delhi Capitals will take on Sunrisers Hyderabad in Delhi. The match will start at 7.30 PM.

<><><> **SWATI/CB/0617 HRS**

**KGS SSP-1 20/04/2024**

**EPFO- DATA**

Employees' Provident Fund Organisation, EPFO has added 15.48 lakh net members in the month of February, 2024. EPFO's provisional payroll data released today indicates that around 7.78 lakh new members have been enrolled during the month. A noticeable aspect of the data is the dominance of the 18 to 25 years age group, constituting a significant 56.36 per cent of the total new members added in February. It indicates that the majority of individuals joining the organized workforce are youth, primarily first-time job seekers. The payroll data also highlights that approximately 11.78 lakh members exited and subsequently rejoined EPFO. These members switched their jobs and re-joined the establishments covered under the ambit of EPFO. They opted to transfer their accumulations instead of applying for final settlement thus, safeguarding long-term financial well-being and extending their social security protection. Gender-wise analysis of payroll data unveils that out of 7.78 lakh new members, over two lakh are new female members. The female member addition is indicative of a broader shift towards a more inclusive and diverse workforce.

<><> Anand 1718